విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

సజావుగా ధాన్యం కొనుగోలు

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతున్నదని, లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశం హాలులో జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు అంశంపై విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యం 3.42 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటివరకు 10,800 మెట్రిక్ టన్నులు సేకరించినట్టు తెలిపారు. జిల్లాలోని 296 ఆర్‌బీకే లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలుత తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు మండలాల్లో ఆర్బికెల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతున్నదన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే నగదు జమ చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గన్ని బ్యాగులకు ఇబ్బంది లేదని ఇప్పటికే ఆర్బికెల్లో అవసరమైన గన్ని బ్యాగ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. జిల్లాలో ఉన్న 55 వే బ్రిడ్జిలలో వలంటీర్లను నియమించి 24 గంటలు ముందే వే బ్రిడ్జిలో తూకమైన ధాన్యం వివరాలను తెప్పించుకునే సరిచూడడం జరుచున్నదని తెలిపారు. మిల్లు, ఆర్.బి.కెలో తేమ శాతం వ్యత్యాసం ఉంటుందని దేనిని పరిగణలోనికి తీసుకుంటారని ఒక విలేకరి ప్రశ్నించగా, ఆర్‌బికె లో నిర్ణయించిన తేమశాతాన్ని పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు.

విలేకరుల సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి మురళి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎస్.సూర్య తేజ, భీమవరం ఆర్డీవో దాసిరాజు పాల్గొన్నారు.

విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలే పునాదులు

విశాలాంధ్ర -భీమవరం: విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలే పునాదులని మహనీయులెందరో గ్రంథాలయాలను అనుసరించి ప్రపంచ చరిత్రలో నిలిచారని స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఎఎస్పీ రవికుమార్ అన్నారు. భీమవరం శాఖా గ్రంథాలయం, చదువురుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అనేక విశేషాలను గ్రంథాలయాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. పుస్తక పఠనం మంచి అలవాటని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలల సాహిత్యం, నవలలు,జీవిత చరిత్రలు, మతగ్రందాలు, పోటీ పరీక్షల పుస్తకాలు, టెక్నాలజీ, లాంగ్వేజ్ బుక్స్ ప్రదర్శించారు. గ్రంధపాలకుడు ఎస్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారోత్సవాల కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, రీడర్స్ ఫోరం అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, లయన్స్ క్లబ్ కార్యదర్శి నరహరి శెట్టి కృష్ణ, సభ్యులు కటారి వెంకటేశ్వరారావు, అడబాల శివ తదితరులు పాల్గొన్నారు.

విజయ్ కుమార్‌కు అవార్డు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు కొత్తగూడెం గ్రామానికి చెందిన మెర్సి మిషన్ వెల్ఫేర్ సొసైటీ అధినేత పాస్టర్ రె.వ. ఎ. విజయ్ కుమార్ మదర్ థెరిస్సా సేవారత్న ఎక్స్ లెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ విషయాన్ని పాస్టర్ విజయ్ కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కృష్ణ కుమారి, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా అడ్వకేట్ వరప్రసాద్, హైకోర్టు అడ్వకేట్ ఎస్.కుమార్ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. విజయ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలుకు ఉంగుటూరు మండలంలో పలువురు పాస్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంఘసభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయకుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలోనే అసలైన సంతృప్తి అన్నారు.

పేదల నివాసాలకు అనుమతించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బయ్యన గూడెం గ్రామంలో రామకోనేరు చెరువు పరిసర ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబాల నివాసా లకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా వెసులుబాటు కల్పించాలని బయ్యనగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ కు వినతి పత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను సబ్ పోస్ట్ ఆఫీస్ గా ప్రతిపాదించాలని, గ్రామంలో ఉన్న హిందు స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ శ్రీధర్ బాబును కోరినట్టు తెలిపారు. ఎంపీ శ్రీధర్ సానుకూలంగా స్పందిస్తూ తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపినట్లు అనంతలక్ష్మి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

మ్యాజిక్ స్టార్ బోస్‌కు సన్మానం

విశాలాంధ్ర-భీమవరం: తెలంగాణలో జరుగుతున్న 'మాయాజాలం 2022' ఇంద్రజాల ప్రదర్శనలో పట్టణానికి చెందిన మేజిక్ స్టార్ బోస్ ను మంగళవారం హైదరాబాద్ లో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్, తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ మేజిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మేజిక్ స్టార్ బోస్ ఇంద్రజాల రంగానికి ఎన్నో సేవలందించాలని కొనియాడారు.

కృష్ణయ్యా... మళ్ళీ రావాలయ్యా

విశాలాంధ్ర - లింగపాలెం : సూపర్ స్టార్ కృష్ణ మృతి చెందారని తెలియటంతో అభిమానులు తీవ్ర ఆవేదన చెందారు. గ్రామగ్రామాన ఉన్న ఈయన అభిమానులు ఈయన మరణ వార్తను జీర్ణించుకోలేక పోయారు. ఈయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారని తెలిసినప్పటి నుంచి కోలుకోవాలని.. కోలుకుంటారని భావించిన అభిమానులకు మరణ వార్త తెలియగానే కుటుంబంలో ఒక వ్యక్తిని కోల్పోయామనే బాధతో తల్లడిల్లారు. కృష్ణకు సినిమా పరంగా, రాజకీయంగా చింతలపూడి నియోజకవర్గంలో అభిమానులు ఉన్నారు. కృష్ణకు ఈ నియోజకవర్గ ప్రజలతో అనుబంధం ఉంది. 1989లో ఎంపీగా పోటీ చేసిన ఈయనకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అప్పటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి ఓటమి చెందితే ఈ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసిన కృష్ణకు దాదాపు 10 వేల ఓట్ల మెజార్టీని ఇచ్చారు. సినిమా రాజకీయాలలో ఈయన సాధించిన విజయాలను తలచుకుని అభిమానులు కంట తడి పెట్టారు. గ్రామాలలో కృష్ణ ఫ్లెక్సీలు పెట్టి నివాళులర్పించారు. చింతలపూడి నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ వేత్త మందలపు సత్యనారాయణతో మంచి అనుబంధం ఉండేది. జిల్లాలో రాజకీయ దురంధరుడైన మాగంటి రవీంద్రనాధ్ చౌదరితో సన్నిహిత సంబంధాలు ఉండేవి.

టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పెంకుళ్ళపాడులో నిర్మించినబీప టిడ్కో ఇళ్ళను పాలకొల్లు శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు మంగళవారం పరిశీలిం చారు. అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వెనువెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ ఇప్పటివరకు లబ్ధిదారులకు 1856 టిడ్కో ఇళ్ళను స్వాధీనం చేశారన్నారు. స్థానికంగా వీధిలైట్ల సమస్య ప్రధాన సమస్యగా ఉందని, మున్సిపల్ పరిధిలో పెంకుళ్ళపాడు లేదు కాబట్టి వీధిలైట్లు వేయాలా? వద్దా? అనే సందిగ్ధంలో కమిషనర్ ఉన్నారన్నారు. ఆ ఆలోచన టిడ్కో ఇళ్లలో ఉంటున్న వారందరూ కూడా మున్సిపల్ ఓటర్లే నని, శానిటేషన్ చేయించి, త్రాగునీరు మున్సిపాలిటీ అందిస్తున్నప్పుడు వీధిలైట్లు నిర్వహణకు ఎందుకు నిధులు కేటాయించరని ఎమ్మెల్యే నిమ్మల ఈ సందర్భంగా ప్రశ్నించారు.

జీలుగుమిల్లి సి.టి.ఆర్.ఐ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర- జీలుగుమిల్లి : రాజమండ్రి కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ నూతన డైరెక్టర్ గా నియమించబడ్డ మాగంటి శేషు మాధవ్ మంగళ వారం జీలుగుమిల్లిలోని సి.టి.ఆర్.ఐ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.టి.ఆర్.ఐ స్థానిక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామ న్నారు. రాజమండ్రి కేంద్రంలోని క్షేత్రంలో ఉండే సైంటిస్టులు వారంలో ఒకరోజు ఇక్కడ కేంద్రాన్ని పరిశీలిస్తారని,నూతన వంగడాలని తయారు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులు నాణ్యమైన పొగాకు పండించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వై.సుబ్బయ్య, ఎం.వి జయకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణ మృతికి సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి సంతాపం

విశాలాంధ్ర భీమవరం: సినీనటుడు కృష్ణ మృతికి సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు సినీ రంగంలో 350 కి పైగా చిత్రాల్లో నటించిన కృష్ణ తెలుగు వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తొలినాళ్లలో ప్రజానాట్యమండలిలో గరికపాటి రాజారావు లాంటి వారితో కలసి నాటకాలు వేస్తూ సినీ రంగంలోకి ప్రవేశించిన కృష్ణ గొప్ప నటుడిగా ఎనలేని కీర్తి ప్రతిష్టలు గడించారన్నారు. విలువలతో కూడిన జీవితం గడిపారన్నారు.కృష్ణ మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటుగా పేర్కొన్నారు. కృష్ణ మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజానాట్యమండలి సంతాపం

విశాలాంధ్ర- ఏలూరు : ప్రముఖ సినీ కథానాయకుడు కృష్ణమృతి సినిమా రంగానికి తీరని లోటని ప్రజానాట్యమండలి ఏలూరు ఏరియా సమితి సంతాపం ప్రకటించింది. మంగళవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాల యం స్ఫూర్తి భవనంలో సంతాప సభ నిర్వహించారు. కృష్ణ చిత్రపటానికి ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా కన్వీనర్ బళ్ళ కనక దుర్గారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రజానాట్య మండలి ఏలూరు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పల్లె నారాయణ, తమ్మా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణ ప్రజానాట్య మండలి కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొనే వారన్నారు. సినీ రంగంలో అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించి 360 చిత్రాలలో నటించారన్నారు. మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు వంటి సాహస విప్లవ సినిమాలు నిర్మించి డేరింగ్, డాషింగ్ హీరోగా పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో భజంత్రీ శ్రీనివాసరావు, గేదెల నాగేశ్వర రావు, తూతిక ధనంజయ, పోలా భాస్కరరావు,యర్రా వెంకటేశ్వరరావు, పాల్గొని నివాళులర్పించారు.

చలో రాజమండ్రి జయప్రదం చేయండి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : భవననిర్మాణ కార్మికసంఘాల సమాఖ్య జాతీయ మహాసభ నంద ర్భంగా నవంబరు 26న రాజమండ్రిలో జరగనున్న బహిరంగ సభకు తరలిరావాలని భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు పిలుపు ఇచ్చారు. నవంబరు 26,27,28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే జాతీయ మహాసభల ప్రచారం నిమిత్తం మంగళవారం పట్టణంలోని వివిధ మకాముల వద్ద సమావేశాలు జరిగాయి.ఈ సందర్భంగా పాలూరి లక్ష్మణరావు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మిక సమస్యలపై జాతీయ చర్చిస్తారని వివరించారు.గత మూడేళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా భవననిర్మాణ కార్మికుల పరిస్తితి దిగజారిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజమండ్రి లో జరిగే భారీ ప్రదర్శనకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, ఏరియా తాపీ వడ్రంగి, సెంటరింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కోరారు. కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు పులపా నాగేశ్వరరావు, సర్వసుద్ధి సూరిబాబు, బొమ్మిడి సింహాచలం, పెరికె శివరామకృష్ణ, కోడె సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: అపరిష్కృత సమస్యల పరిష్కారానికి, మెరుగైన వేతనాలు, పని గంటలు తదితర డిమాండ్ల సాధన కోసం మెడికల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు అలుపెరుగని పోరాటాలు సాగించాలని ఏఐటీ యూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. మెడికల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచుతూ ఇచ్చిన జి.ఓ.లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాసపత్రి వద్ద మంగళవారం కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్టు కార్మికుల కొరకు ఏఐటీయూసీ తరపున ఎన్నో పోరాటాలు చేసి సాధించామని హక్కుల సాధనకై కార్మికులు ఏకోన్ముఖం కావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులను ఆఫ్కాస్ ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ, పిఎఫ్, ఇఎస్ఐ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై పోరు సల్పాల ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆకల రాము, వై.వి.ఆనంద్, కె.సత్యవతి, కె.శ్రీలక్ష్మి, కె.లక్ష్మణ్, జె.గీత, బి.వెంకటలక్ష్మి భవాని మంగమ్మ, సుధారాణి, పి.సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర -నూజివీడు : సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం ఉన్నా లేకపోయినా ఒకటేనని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణం మూడో వార్డులో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎంతో దూర దృష్టితో పేద ఇంటి ఆడపడుచుల వివాహాలు ఆ ఇంటికి భారం కాకూడదని పెళ్లి కానుక ఇస్తే జగన్ రెడ్డి మాత్రం అధికారం చేపట్టింది మొదలు పేదలకు ఉపయోగపడుతున్న పథకాలను రద్దు చేయడమే కాక ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకర పాలనను ప్రారంభించాడన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వివిధ చేతి వృత్తులు చేస్తున్న ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే దిశగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఉపసంహరించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు

విశాలాంధ్ర - ముసునూరు : వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దని, ఉచిత విద్యుత్ కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను, దేశ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే చర్యలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ముసునూరు మండపం సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉంటే గోరుచుట్టుపై రోకటి పోటు మాదిరిగా వ్యవసాయ పంపు సెట్ల కు విద్యుత్ మీటర్లు బిగించడం వారిపై మరింత భారం మోపడమే అన్నారు. సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు తక్షణమే అమలు చేయాలన్నారు. పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి మెట్ట ప్రాంతం రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు రాయెంకుల లక్ష్మణరావు మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతులకు ప్రస్తుత కాలంలో ఇచ్చే తొమ్మిది గంటల విద్యుత్ పగటిపూట మాత్రమే ఇచ్చి మెట్ట ప్రాంత రైతులకు నీరు అందించాలని రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికరైతులు కూచిపూడి నాగేశ్వరరావు, చలసాని జగన్ మోహన్ రావు , చాట్ల పుల్లారావు ,తుమ్మల లక్ష్మణరావు, పండు బాబు, చింతా పాపారావు, దేవినేని రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

వెంటనే మార్కెట్ యార్డు ప్రారంభించాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలో రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు అందుబాటులో ఉండే విధంగా మార్కెట్ యార్డును వెంటనే ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉదయ్ నగర్ లో బంధం నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తుపాన్లతో పాటు ప్రకృతి వైపరీత్యాల వలన అనేక విధాలుగా నష్టపోయిన రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండించారని వారికి సరైన గిట్టుబాటు ధర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. వేల రూపాయలు పెట్టుబడులు అప్పుగా తెచ్చి పంటలు పండించే పరిస్థితి నెలకొందని మండలంలో వ్యవసాయమే ఆధారం కావటం వలన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. దళారులకు పంటలను అమ్ముకునే పరిస్థితి రాకుండా ముందుగానే మార్కెట్ యార్డ్ ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎర్ర మధు, మహిళా సమాఖ్య నాయకులు సోడే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పేదలు సాగు చేస్తున్న భూములు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: గత 25 సంవత్సరాలుగా మండ లంలోని పేరంపేట గ్రామంలో ఉన్న య.19.56 సెంట్లు భూమిని సాగు చేసుకుంటున్న పేదలకు పట్టలివ్వాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య, బండి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ గత 25 సంవత్సరాలుగా మండలంలోని పేరం పేట గ్రామంలో ఉన్న య.19.56 సెంట్ల భూమిని సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక మార్లు ఆర్డీవో,జిల్లా కలెక్టర్ దృష్టికి పేరంపేట భూమిలో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వమని విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం చేయలేదన్నారు. తక్షణం స్పందించి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాని పక్షంలో రానున్న కాలంలో జిల్లా స్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకటేశ్వరరావు,తాళ్లూరి నాగరాజు, కలపాల శ్రీరాములు పేరంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో ఆస్తి విషయమై నానమ్మ పై రోకటిబండతో దాడి చేసి మృతికి కారకుడైన మనవడు సొంగా వంశీని నూజివీడు రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి డీఎస్పీ ఇ.అశోక్ కుమార్ గౌడ్ సమక్షంలో ప్రవేశపెట్టారు . ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ నిందితుడిపై 307 ఐపిసి గా అలెర్ట్ చేసి ఒకరోజులో నిందితుడిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. కేసులో దర్యాప్తు చేసిన సిఐ ఆర్.అంకబాబును, నిందితుడి అరెస్టుకు కృషి చేసిన రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి రామకృష్ణ , సిబ్బంది కె వెంకటరావు , బి శివ నారాయణ లను డిఎస్పి అభినందించారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-ఉండి: కళాశాలకు వెళ్లిన యువత అదృశ్యమైన సంఘటన ఉండి గ్రామం దివ్య డిగ్రీ కాలేజీ లో చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక దివ్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న పొట్నూరి వీర వెంకట నాగ ప్రవళిక సోమవారం కళాశాలకు వెళ్ళగా తన చెల్లెలు భోజనం క్యారియర్ కళాశాలకు తీసుకువెళ్లగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవళిక ఈరోజు కాలేజీకి రాలేదని చెప్పారని తండ్రి పొట్నూరి వీరబాబుకు యువతి తెలిపింది. వీరబాబు చుట్టుపక్కల ప్రదేశాల్లో వెదకగా ఆచూకీ తెలియలేదని మంగళవారం ఉండి పోలీసులకు పొట్లూరు వీరబాబు ఫిర్యాదు చేయగా ఉండి ఎస్ ఐ కే గంగాధర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - భీమడోలు : యువత డ్రగ్స్ ఉచ్చులో పడి బంగారు భవిష్య త్తును నాశనం చేసుకోవద్దని భీమడోలు ఎస్ఐ చావా సురేష్ అన్నారు. భీమ డోలు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్క రించుకుని 2వ రోజు మంగళవారం డ్రగ్స్‌పై కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లా డుతూ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి సమాజంలో యువత డ్రగ్స్ బారినపడుతున్నారన్నారు. సమాజంలో డ్రగ్స్ కార్యకలాపాలపై యువత నిఘా పెట్టాలని కోరారు. చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవర్చుకోవాలని కోరారు. అనంతరం డ్రగ్స్ అరికట్టడంలో యువత పాత్ర పై డిబేట్ పోటీలలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో పిపి అల్లీ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తుమ్మల ఉమా మహేశ్వర్, నాయకులు కె. భాస్కరరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు మద్దాల అప్పారావు, లైబ్రరియన్ కె. శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్లు ఉదయ్, ధర్మరాజు, లెక్చరర్స్, మహిళా కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధర్నా

విశాలాంధ్ర-ఉంగుటూరు: ధాన్యం రైతులు సంచుల కోసం మంగళవారం ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిం చారు. ఉంగుటూరులో 2500 ఎకరాల్లో వరిసాగు చేశారు. అందులో సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయి. ధాన్యం కల్లాల్లో ఉన్నాయి. తేమ శాతం 17లోపు వచ్చిన రైతులకు గోనె సంచులు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉంగుటూరుకు లారీలో వచ్చిన గోనె సంచులు మొత్తం దింప కుండా సగమే ఇవ్వడం ఏంటని రైతులు పలు నినాదాలు చేసి లారీని అడ్డగించారు. సరిపడా గోనె సంచులు సరఫరా చేయటంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ రైతులందరూ సంచుల కోసం ఆందోళన వ్యక్తం చేశారు. సంచులు అందుబాటులో ఉన్నాయని అధికారులు చెపుతున్నా పూర్తి స్థాయిలో గోనె సంచులు అందుబాటులో లేవని రైతులు విమర్శిస్తున్నారు.

కృష్ణ మృతికి ప్రజానాట్యమండలి సంతాపం

విశాలాంధ్ర - కామవరపుకోట : హీరో నటశేఖర కృష్ణ మృతికి ప్రజానాట్యమండలి చింతలపూడి ఏరియా అధ్యక్షులు టీవీఎస్ రాజు ప్రగాఢ సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పూర్వ ప్రజా నాట్య మండలి కళాకారులు ప్రజా వైద్యశాల డాక్టర్ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాజు మాట్లాడుతూ కృష్ణ నటుడిగా దర్శకునిగా నిర్మాతగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తొలిసారిగా హైదరాబాద్ మహానగరంలో స్టూడియో నిర్మించి అనేక మంది జూనియర్ కళాకారులకు అవకాశం కల్పించారన్నారు. ఆయన చలనచిత్ర రంగంలో ఆర్థికంగా నష్టపోయిన నిర్మాతలకు సహకరించేవారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు కంకిపాటి ఏసుపాదం, కంకిపాటి బుచ్చిబాబు, మానవత కన్వీనర్ సాయిన కనకరాజు, వీరమల్ల మధుసూదన్ రావు ఎస్ రూప దేవి, బొందలపాటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో పంచకర్మ వైద్యం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగు టూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశా లలో మంగళవారం పంచకర్మ వైద్యాన్ని ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ లక్ష్మి సౌజన్య మంగళవారం ప్రారంభిం చారు. మండలంలో వివిధ గ్రామాల నుండి రోగులు వచ్చి పంచకర్మ వైద్య సేవలను పొందారు. మోకాలి నొప్పులు, నరముల బలహీనత, నడుము నొప్పులు, మెడ నొప్పి మొదలగు రోగాల కు చికిత్సలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండారు సింధు మధుబాబు, ఉపసర్పంచ్ పాతూరి జగదీష్ పాల్గొన్నారు. పంచకర్మ వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లక్ష్మి సౌజన్య కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - ఏలూరు : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బడేటి చంటి

స్పష్టం చేశారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏలూరు నగరంలో తాండవి స్తున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కారానికి చర్యలు తీసు కుంటానని హామీ ఇచ్చారని చెప్పారు. ఏలూరు ప్రభుత్వాసు పత్రిలో సీనియర్ వైద్యులు లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలు, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల కారణంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ మంగళవారం బడేటి చంటి టిడిపి నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పాలి ప్రసాద్, చోడే వెంకటరత్నం, నెరుసు గంగ రాజు, గూడవల్లి వాసు, మాగంటి ప్రభాకర్, మాకాల రమేష్, వీరంకి త్రినాద్, కిలారపు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీని అధికారంలోకి తేవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టీడీపీ అధికారం లోకి రావడానికి నాయకులు, కార్య కర్తలు కృషి చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తెలిపినట్లు కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ఠ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ను మంగళగిరిలో టిడిపి కొయ్యలగూడెం అధ్యక్షుడు రామకృష్ణ మర్యాదపూర్వ కంగా కలుసుకు న్నట్టు తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని లోకేష్ తెలిపినట్లు రామకృష్ణ పేర్కొన్నారు. లోకేష్‌ను కలిసిన వారిలో కొయ్యలగూడెం మండలం మాజీ ప్రధాన కార్యదర్శి రాచూరి మదన్ ఉన్నారు.

ప్రకటన

నా క్లయింటు ఏలూరు జిల్లా, దెందులూరు మండలం, చల్ల చింతపూడి కాపురస్తులు శ్రీ పెండెం పోతురాజు గారి కుమారుడు రాంబాబు గారికి చెందిన ఈదిగువ షెడ్యూల్ ఆస్తిని కొదువపెట్టి బ్యాంకులలో ఋణమును పొందుటగాని లేదా ఇతరులకు విక్రయించుటకు గాని తలపెట్టుచున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పెండెం పోతురాజు గారి పూర్వార్జితం బాపతు స్థిరాస్థియై వారు వారి కుటుంబ సభ్యులు వార జాయింటు కుటుంబ అన్నలను 1984 సంవత్సరము పూర్వమే మూజువాణిగా పంచుకొను టలో సదరు పెండెం పోతురాజు గారి వాటాకు రాబడిన వారు ఇంటస్టేట్‌గా మరణించి నందున వారి మరణానంతరము వారి భార్య కూడా ఇంటస్టేట్‌గా మరణించియున్నారు. వారి ఇరువురి మరణానంతరము హిందు వారసత్వ చట్టరీత్యా వారి "ముఖ్యవారసులమైన మేము ముగ్గురు అనగా 1) పెండెం బుచ్చం, 2) పెండెం సత్యనారాయణ, సోమాల వరలక్ష్మి గార్లు జాయింటుగా స్వాధీనపరచుకొని వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తూ ఈ ఆస్తిలో 1) పెండెం సత్యనారాయణ, 2)సోమాల వరలక్ష్మి వారికి 3/4వ వంతు అనిర్దిష్టపు జాయింటు హక్కును వారు రూ. 13,50,000/-లుకు పెండెం రాంబాబుకు వారి పేరున భీమడోలు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో హక్కువిడుదల దస్తావేజు నెం .1376/2022రుగా రిజిష్టర్ చేయించారని తెలియజేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధమైన చెల్లదగు అభ్యంతరములు, కోర్టుజప్తులు, ఇంజంక్షన్లు, భాగలబ్ధి తగాయిదాలు వగైరాలు యేదేని యున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపల ఈ దిగువ అడ్రస్సునకు రిజిష్టరు పోస్టు తిరుగు దపా ద్వారా పంపవలసినది. లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు ఏదేని బ్యాంకులలో ఋణమును పొందుటకు లేదా ఇతరులకు విక్రయించుట చేయగలరు. తదుపరి వచ్చు క్లయిములు అభ్యంతరములు నా క్లయింటు ఏవిధముగాను బైండుచేయజాలవు. ఏలూరు జిల్లా, దెందులూరు మండలం, చల్ల చింతలపూడి గ్రామము లో యున్నట్టి ఆస్తి తాలూకు 1వ ప్రతి : చల్ల చింతలపూడి గ్రామములోని రీ సర్వేనెం. 213రు దాఖలా చ.గ.193.6లు ఖాళీ నివేశ స్థలమునకు హద్దులు తూర్పు : 1వ ప్రతి స్థలముకున్నూ పెండెం నాగేశ్వరరావు గారి తాలూక రాకపోకల కోసం ఏర్పాటు చేసుకున్న గజం వెడల్పు గల దారి దక్షిణం: మేము రోడ్డునకు ఏర్పాటు చేసుకున్న 3 గజముల దారి పడమర: కమ్మ కోటేశ్వర రావు గారి భూమి ఉత్తరం: పెండెం నాగేశ్వరరావు గారి భూమి పై నాలుగు హద్దుల మధ్య చ.గ193.6లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ..
2వ ప్రతి :చల్లచింతలపూడి గ్రామములోని రీ.సర్వే నెం.213రు దాఖలా చ.గ.228.60లు నివేశ స్థలమున్నూ అందలి డోరునెం. 1-35రు గల ఆర్.సి.సి బిల్డింగునకు హద్దులు తూర్పు : ముగ్గళ్ళపెంటయ్య గారి ఇంటి స్థలం చ.అ.31.0లు దక్షిణం : చీకట్ల నారాయణ గారి తాలూకు భూమి చ.అ.70.0లు పడమర : కమ్మ కోటేశ్వరరావు గారి భూమి చ.అ. 30.0లు ఉత్తరం : మేము రోడ్డునకు ఏర్పాటు చేసుకున్న 3 గజముల దారి చ.అ.63.0లు
పై నాలుగు హద్దుల మధ్య చ.గ228.0లు స్థిరాస్తి నివేశ స్థలమున్నూ అందలి డోరునెం.1-35రు గల ఆర్.సి.సి బిల్డింగున్నూ యిందలి యావత్తు యీజుమెంటు హక్కులతో సహా..

Nagavarapu Uma Mahesh
ADVOCATE # 39-1-15A, 2nd Floor, MNR Street Labbipet, VIJAYAWADA-520010
Cell: 9703362109

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఏలూరు : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం అధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకం-దుష్ఫలితాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథి, ప్రముఖ వైద్యులు, రోటరీ పూర్వపు జిల్లా గవర్నర్ డాక్టర్ పి. దామోదరరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడటం వలన మెదడు,నాడీవ్యవస్థ,జీర్ణక్రియ, లీవర్, కిడ్నీ మొదలైన అవయాల పనితీరు దెబ్బతిని మరణానికి దగ్గరవుతారని,వాటికి దూరంగా వుండాలని హెచ్చరించారు. మితమైన ఆహారం తీసుకుంటూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ప్రముఖ న్యాయవాది కూన కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు,యువత గంజాయి మాఫియా మాయలో పడొద్దని, వాళ్లు యిచ్చే తాయిలాలకు ఆకర్షితులు కావద్దని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఏ మోతాదులో కలిగియున్నా, తెలియక మీ వాహనంలో తీసుకువెళ్లిన,మీరు అద్దెకిచ్చే ఇంట్లో స్టోరేజ్ చేసినా నేరస్థులు అవుతారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి.వి.శ్రీనివాస్,సభ్యులు పి.ఆంజనే యులు నాగాస్త్ర, వి. సురేష్, శ్రీహరికోటి,జి.నాగలక్ష్మి, ఎస్.శ్రీహరిరావు,ఉప గ్రంథ ఏ.నారాయణరావు,సహాయ గ్రంథపాలకులు వి.టి.సందీప్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-మండవల్లి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు, యువత, నిరుద్యోగులు గ్రంథాలయాల్లో అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై టి.రామకృష్ణ అన్నారు. మంగళవారం మండవల్లి శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జరుగుతున్న పుస్తక ప్రదర్శనను ఎస్సై సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశనుండే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులు, యువత ,నిరుద్యోగులు ,మహిళలు గ్రంథాలయల్లో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అభ్యసించి జీవితంలో ఉన్నతస్థితికి చేరువకావాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో మండవల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజరు బి,దుర్గారావు, హైస్కూలు హెచ్ఎం వెంకటేశ్వరరావు,ఐక్యవేదిక నాయకులు ఎల్ఎస్ భాస్కరరావు , గ్రంథపాలకురాలు షేక్‌పర్వీన తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీలో ప్రభుత్వ విఫలం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీలో ప్రభుత్వం విఫలం చెందిందని పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ చిర్రి బాలరాజు విమర్శించారు. మండలంలో సరిపల్లి గ్రామంలో నిరుపేదలకు అందజేసే ఇళ్ల స్థలాలు చెరువుల తయారైన క్వారీ లో ఇవ్వడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని నిరుపేదలందరికీ ఇల్లు నిర్మించి అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఎవరి ఇల్లు వారే కట్టుకోవాలని బలవంతం చేస్తున్నారని అన్నారు. స్థానిక నాయకులు ఇళ్లు కట్టుకుంటారా ఇచ్చిన పట్టాలు వెనక్కి ఇచ్చేస్తారా అని బెదిరింపులు చేస్తున్నారని పేద ప్రజలను బెదిరింపులకు గురి చేస్తే జనసేన పార్టీ తరఫున సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట సత్యనారాయణ (రవి), చోడి పిండి సుబ్రహ్మణ్యం, మాదేపల్లి శ్రీను, సంకు మధుబాబు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - కలిదిండి : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయం నందు విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మంగళవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో స్వాతంత్ర సమరయోధులు, ఇతర పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, మారక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు అనే అంశంపై డిబేట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు సుగుణా కళాశాల విద్యార్థులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా హైస్కూల్ ఉపాధ్యాయులు ఎస్. నరసింహారావు, డి. నాగలక్ష్మి వ్యవహరించారు. గ్రంథాలయ అధికారి జి. రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

108 కలశాలతో ఊరేగింపు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : జీలుగుమిల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర కలశ శోభాయాత్ర 108 కలశాలతో గ్రామ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి టీఎస్ రవికుమార్ మాట్లాడుతూ కార్తిక మాసం సందర్భంగా ఆలయంలో ప్రతి మంగళవారం విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. లక్ష తమలపాకుల పూజ లక్ష సింధూర అర్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. హనుమాన్ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె ధర్మరాజు. కె అప్పారావు. కే అన్నవరం. సిహెచ్ చంద్ర రావు. అర్చకులు చిరంజీవి శర్మ పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయ కార్యాలయం వద్ద విద్యార్థిని విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖ అధికారి జె.సురేష్ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను, దేవాలయాలుగా భావించి గ్రంథాలయాలకు రావడానికి అలవాటు చేసుకోవాలని చిన్నారులకు పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు యు.రాముడు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనం జీవితంలో ప్రధాన భాగం కావాలి

విశాలాంధ్ర -పెంటపాడు : పెంటపాడు శాఖ గ్రంథాలయంలో మాదకద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సు, పుస్తక పఠనం ప్రాముఖ్యత అనే అంశంపై ఎం ఈ ఓ ఎం.శ్రీనివాస్ ప్రసంగిస్తూ ప్రతి వ్యక్తి నిత్యకృత్యాలలో పుస్తక పఠనం అనేది ప్రధాన భాగం కావాలన్నారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

అనంతరం గోయంక డిగ్రీ కళాశాల రాజనీతి అధ్యాపకులు జీ.జాన్ బాబు రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నల్లమిల్లి విజయానంద రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి యెస్.టి.వి.యన్ ప్రధానోపాధ్యాయులు యెస్.కె.యెస్.రాఘవా చార్యులు ఉపాధ్యాయులు కుదుళ్ల నారాయణరావు, డిగ్రీ కాలేజ్ గ్రంథపాలకులు ఎ.ఝాన్సీ, ఆర్ట్స్ విభాగ అధ్యాపకురాలు దివ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి మహ్మద్ జుల్ఫిఖర్ అలి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - నరసాపురం : ముఖ్యమంత్రి ఈ నెల 21 వ తేదీ నరసాపురం పర్యటనలో ఎటు వంటి లోపాలను తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేసి, సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టరు కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమా వేశమంది రంలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నరసాపురం ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని అన్నారు. వాటర్ గ్రిడ్, ఆర్‌టిసి బస్టాండ్,100 పడకలు హాస్పిటల్, సబ్ స్టేషన్ , ఫిషింగ్‌హార్బర్, ఆక్వా యుని వర్సిటీ తదితర పనులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు దగ్గర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.25 వార్డు నక్కా వారి పేట వీవర్సు కాలనీలో పబ్లిక్ మీటింగ్ , చినమామిడిపల్లి లేఅవుట్‌లో హెలిప్యాడ్ సంబంధించిన తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ప్లేస్‌లో ,ముఖ్య మైన చోట్ల వైద్య అధికారి, సిబ్బంది ,అన్ని రకాలు మందులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చెయ్యాలని ఆమె అన్నారు. మూడు రోజులు పాటు కమాండ్ కంట్రోల్ రూమ్ పని చేసేలా అధికారులు ,సిబ్బంది నియమించి చర్యలు తీసుకోవా లన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ యం.సూర్యతేజ, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కుమారి డి.అఖిల, జిల్లా రవాణా శాఖ అధికారి టి. ఉమా మహేశ్వరరావు, డియంహెచ్‌వో డాక్టరు డి.మహేశ్వర రావు, డిఆర్‌డిఏ పిడి యం యస్ యస్ వేణు గోపాల్, డ్రామా పి డి రాజేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు,నరసాపురం, మొగ ల్తూరు, పాలకొల్లు, పోడూరు, యలమంచిలి, వీరవాసరం, భీమవరం, తహశీల్దారులు, యం పి డి వో లు , పురపాలక సంఘం కమిషనర్‌లు, ఏ పి యం లు, తది తరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు భూమి పరిశీలన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: ఇళ్ల స్థలాల మంజూరు కోసం భూ సేకరణలో భాగంగా మంగళవారం కొయ్యలగూడెం మండలం రాజవరంలో భూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. ఇళ్ల స్థలం కోసం దరఖాస్తు చేసిన వ్యక్తి అర్హుడని తేలితే 90 రోజుల్లోగా ఇంటి స్థలం అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సంబంధిత అధికారులు పనిచేయాలన్నారు. రాజవరంలో 83 మందికి గతంలో ఇళ్ల పట్టాలు అందించగా ప్రస్తుతం మరో 13 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇళ్ల స్థలాలు అందించేందుకు రాజవరంలో గుర్తించిన 27 సెంట్ల భూమిని జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. గతంలో ఎకరా 68 సెంట్ల భూమిని సేకరించగా 83 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించామన్నారు. సంబంధిత స్థలంలో లబ్ధిదారులు వెంటనే ఇళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట తహశీల్దారు పి. నాగమణి పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో : ఇళ్ల స్థలాలకోసం కామవరపుకోట మండలం తడికలపూడిలో గుర్తించిన భూమిని మంగళవారం జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. 90 రోజుల్లోగా ఇంటి స్థలం కోసం మంజూరుకు సంబంధించి గుర్తించిన భూమి భౌగోళిక పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఇందుకు సంబంధించి రికార్డులు, మ్యాప్ లను చూసారు. తడికలపూడి సర్వే నెంబరు 124/5 లో ఎకరా 28 సెంట్ల గయ్యాళిభూమిని చేంజ్ ఆఫ్ క్లాసిఫికేషన్ కోసం తహశీల్దారు వారు ప్రతిపాదించిన భూమిని జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు వ్యక్తిగత పరిశీలన చేశారు. జాయింట్ కలెక్టర్ వెంట తహశీల్దారు జి.వి. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

యనమదలలో బాలల హక్కుల వారోత్సవాలు

విశాలాంధ్ర -నూజివీడు : నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా నూజివీడు మండలం యనమదల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు .ఈ పోటీలలో మొదటి, రెండవ, మూడో స్థాయిలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 20 వ తేదీన పెద్దోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో "బాలల హక్కుల దినోత్సవం" సందర్భంగా ప్రశంసాపత్రం, బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమములో యనమదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, టి. వెంకట నాగేశ్వరరావు, సచివా లయ మహిళా పోలీస్ కె. వాణి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉంగుటూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు సంద ర్భంగా మంగళవారం పుస్తక ప్రద ర్శన నిర్వహించారు. గ్రంథాలయ పాలకులు చిట్టూరి గంగాధర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి విద్యార్థులు విద్యార్థులు పాల్గొని పుస్తక ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి భావన సూరిబాబు నాయుడు, ముప్పన సత్యనారాయణ, నారాయణం హనుమంతరావులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ధర్మాజీగూడెం గ్రంథాల యంలో పుస్తక ప్రదర్శన జరిగింది. సహకార సంఘ అధ్యక్షులు ఉప్పలపాటి వరప్రసాద్ దీనిని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిచారు. లింగపాలెం గ్రంథాలయంలోనూ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు వెంకటరమణ, లతీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-టి.నరసాపురం : గ్రంథాల యాలు విజ్ఞాన భాండాగారాలు అని మండల విద్యాశాఖాధికారి టి.రామ్మూర్తి తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవరచుకోవాలని తెలిపారు. పుస్తక పఠనం వలన విజ్ఞానం పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఆర్ కిషోర్, విజన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ పురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన కైకరం సర్పంచ్

విశాలాంధ్ర-ఉంగుటూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మంగళవారం కలుసు కున్నా మని ఉంగుటూరు మండలం కైకరం సర్పంచ్ సలగాల గోపి మంగళవారం విలేకరులకు తెలిపారు.

2023 జనవరి నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర కు సంఘీభావం తెలిపారు. ఏలూరు జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు, సర్పంచ్ గోపి, జిల్లా కార్యదర్శి సిరిబత్తిన కృష్ణ మోహన్, కరణం చంద్రకుమార్, బొందిలి నాగేంద్ర సింగ్, పసగడ నాని, కరణం ఫణీంద్ర కలుసుకున్నారు.

వై.టిఆర్ వర్ధంతి

విశాలాంధ్ర- తణుకు : తణుకు మాజీ శాసనసభ్యులు యలమర్తి తిమ్మరాజా రెండో వర్ధంతిని మంగళవారం తణుకు టీడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వైటీ రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ వై.టి రాజా తణుకు నియోజకవర్గం అభివృద్ధిలో ఎంతో కృషి చేశారన్నారు. విలువలతో కూడిన రాజకీయాలకు మార్గదర్శకంగా ఉండే వారన్నారు. ఈ సందర్భంగా తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు, నరసాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవరామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంత్రిరావుబాబు, అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణలు తదితరులు వై.టీ రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు చలనచిత్ర అగ్ర నటులు సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆదిత్యలో విజ్ఞానదాయకంగా రీజనల్ పోలీ టెక్ ఫెస్ట్ 2కె 22

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరం పాలెంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాల వారి వారిచే (ఈ నెల 14, 15) రీజినల్ పోలీటెక్ ఫెస్ట్-2కె 22 విజయవంతంగా విజ్ఞానదాయకంగా ముగిసింది. ముగింపు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సదస్సుకు జెఎన్‌టియుకె కాకినాడ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంహెచ్ ఎం కృష్ణప్రసాద్, ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. జనార్ధన రావు, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌టివివిఎస్ కుమార్ పాల్గొన్నారు. ఈ టెక్ ఫెస్ట్‌లో అత్యుత్తమ ప్రాజెక్టు మొదటి బహుమతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన (చాటింగ్ అప్లికేషన్) బి. జాన్ ప్రకాష్, కె. రామ్ గణేష్, బి. నాగ భాస్కర్ టీమ్ గెలుపొందగా ద్వితీయ బహుమతి ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన (థర్డ్ ఐ గెస్టర్ ఫర్ బ్లైండ్ పీపుల్) ఎస్. పుష్ప, పోకల నాని, కె. భానుప్రకాష్, గౌతమ్ సత్య టీమ్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం కపిలేశ్వరపురం శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సాక శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈమధ్య కొత్తగా వచ్చిన పుస్తకములను ప్రదర్శనలో ఉంచడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు గ్రంథాలయాలను సక్రమంగా వినియోగించుకోవాలని గ్రంథాలయంలో ఉన్న దేశ నాయకుల జీవిత చరిత్రలు, ఆధ్యాత్మికం, బాల సాహిత్యం, పోటీ పరీక్షల పుస్తకములను, చదివి, తమ తెలివితేటలను మరింత మెరుగుపరుచుకోవాలని చక్కని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, వైఎస్ఆర్పిపి గ్రామ ప్రెసిడెంట్ కట్ట మురళి కృష్ణ, పీతలు శ్రావణ్ కుమార్, కుడిపూడి విజయ్, బొక్కే నత్యనారాయణ, సచివాలయం వన్ సెక్రటరీ సాయి ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ సతీష్, కంప్యూటర్ ఆపరేటర్ కమ్మెల దాను, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పురాతన వెంకన్న దేవాలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - కరప : కరప మండలం కొంగోడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి సమిత భూదేవి వెంకన్న వెండి విగ్రహాలు కలిగిన అతి పురాతన దేవాలయంలో కార్తీక మాస శుభ సందర్భముగా భక్తులు బారులు తీరి దీప ధూప నైవేద్యాలతో పూజలు జరుపుతున్నారు. ఈ దేవాలయంలో కొలువుదీరిన వెంకన్నకు పూజలు చేస్తే అనుకున్న కోరికలు తక్షణమే నెరవేరుతాయి అని భక్తులు ప్రగాఢ నమ్మకంతో పాటు లోక ప్రతీతి. గ్రామస్తులందరూ కలిసికట్టుగా ముక్కోటి ఏకాదశి వరకు సప్తహ కార్యక్రమాలు నిర్వహించుట, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించుట మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గ్రామవాసి ఎం. కిషోర్ తెలిపారు.

ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత అవసరం

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రస్తుత సమాజంలో ప్రపంచ శాంతికై ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికతను పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర కార్మిక నాయకులు, సామర్లకోట మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు,పెద్దాపురం వ్యవసాయ శాఖ ఏడిఏ దైవ కుమార్, సామాజిక కార్యకర్త, శాంతి వర్ధనా విభిన్న ప్రతిభావంతుల పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబులు అన్నారు. ప్రపంచ శాంతికై క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ఏసు కొరకు నడక కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దాపురం మండలం దివిలిలో ప్రారంభమయ్యే వాక్ ఫర్ జీసస్ మహిళల ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 600 మంది మహిళలు క్రీస్తు సువార్త ప్రకటిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట కౌన్సిలర్ దూది రాజు వైయస్సార్సీపి నాయకులు ఇదుసమల్ల సాయి, సుందరెడ్డి రాజు, ఎద్దు కుమార్, దైవజనులు వంకా జాన్, కె. జయకుమార్, ఆనందకుమార్, బ్లెస్సింగ్, నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత, వంకా రూత్ ప్రశాంతి, రాయవరపు సత్య, ఆయా సంఘాల విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్



విశాలాంధ్ర - ఉండి : విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చెల్లం ఆనందప్రకాష్ ఉండి జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భీమవరం జిల్లా ఉండి మండలంలో ఉన్న రేషన్ షాపులు, అంగన్వాడి కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ కిరణ్, డిప్యూటీ డైరెక్టర్ సురేష్ కలిసి పరిశీలించడం జరిగిందని అందులో భాగంగా మంగళవారం ఈ జడ్పీ హైస్కూల్‌కు వచ్చామన్నారు. ఈ పాఠశాలలో 700 మంది విద్యార్థులు చదువుకోవడం చాలా అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ పౌర సరఫరాల శాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ , ఆరోగ్య శాఖ, వైద్య శాఖ, అను నాలుగు శాఖలలో ఇస్తున్న భోజనాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ పనిచేస్తుందని వారు అన్నారు. ఇందులో ఎక్కడైనా లోపాలు ఉంటే క్లుప్తంగా మాకు తెలియపరచాలని ఏపీ కమిషన్ ఫుడ్ కమిషన్ యూట్యూబ్ ఛానల్ ఉందని అందులో తెలియపరిచిన వెంటనే వారిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉండి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వివిధ పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సహాయమాత, ఇండో సాక్సన్ , లిటిల్ ఫ్లవర్ తదితర పాఠశాలల విద్యార్థులు ప్రథమ , ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సీఐ వై వి వి ఎల్ నాయుడు, ఎస్సై షణ్ముఖ సాయి , ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎంవి ప్రభుదాస్, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసేవారికి పార్టీలో గుర్తింపు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : పార్టీ లో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పదవులు వరిస్తాయని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు .స్థానిక బిలాల్ మసీదు కమిటీ నూతన అధ్యక్షుడిగా షేక్ జిలానీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం బిలాల్ మసీదు కమిటీ వద్ద జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, చింతలపూడి ఎమ్మెల్యే వీ ఆర్ ఎలిజా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలిజా నూతన మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ జిలానీ తో ప్రమాణం చేయించారు.అనంతరం కమిటీ కార్యదర్శి గా షేక్ మహబూబ్ వజీర్,కమిటీ ఉపాధ్యక్షుడు గా షేక్ షాజహాన్ సభ్యులుగా అహ్మద్ బేగ్,ఎం. డి.హఫీజ్,ఎం. డి.ఫజల్,షేక్ బాజాని,షేక్ ఇబ్రహీం,షేక్ ఖాదర్ వలీ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పొల్నాటి బాబ్జీ ,వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవల్లి విజయసారధి(సోంబాబు),మేడవరపు విద్యాసాగర్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ వందనపు సాయి బాల పద్మ, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చదరంగంతో చురుకుదనం

విశాలాంధ్ర - పెదవేగి : స్థానిక పెదవేగి లోని ఎస్ఎంసి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళ వారం చెస్ పోటీలు జరిగాయి. అబ్రహం గ్యారీ కాస్పరోన్ చెస్ అకాడమీ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం స్కూల్ చైర్మన్ డోమినిక్ మాట్లాడుతూ చదరంగం వలన విద్యార్థులలో మేధాశక్తి చురుకుదనం అలవాడతాయని పిల్లలు చదరంగం బాగా నేర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అవినాష్ రాజు, స్కూల్ ఇన్చార్జులు ఉష, నాగేంద్ర అకాడమీ డైరెక్టర్ జి. యోహనాన్, మెబర్ నాగరాజు, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక శాంతినగర్ శ్రీ చైతన్య పాఠశాలలో 'బాలల దినోత్సవ వేడుకలు' ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అద్యంతం అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి మాట్లాడుతూ బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్క విద్యార్థికి తన ఉనికిని తెలుసుకునేలా పెంపొందించేలా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ అంశాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇన్‌చార్జి పార్థసారథి, ఎకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్ ఉదయభాస్కర్ ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.హై స్కూల్ అకాడమిక్ డీన్ జె .సంజీవ్ కుమార్, ప్రైమరీ ఇన్‌చార్జి నరీనా, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ షమ్మీ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి షబానా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో పురోభివృద్ధి

ఏపీ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి

విశాలాంధ్ర - చాట్రాయి : పరస్పర సహకారంతో పనిచేసి సహకార వ్యవస్థను బలోపేతం చేద్దామని ఏపీ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం బూరుగగూడెం పిఎసిఎస్ లో సహకార సంఘం జెండాను ఎగురవేసి సహకార వారోత్సవాలను ప్రారంభించారు.తన రాజకీయ గురువు గడ్డం సత్యనారాయణ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గడ్డం సత్యనారాయణ రెడ్డి రాజకీయ శిష్యుడుగా గ్రామ స్థాయి నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తాను స్థానిక శాసన సభ్యులు ప్రతాప్ అప్పారావు సహకారంతో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రస్థాయిలో తనకు కోపరేటివ్ యూనియన్ చైర్మన్ గా బాధ్యతలు ఇచ్చిన నేపథ్యంలో మనమంతా కలిసి పరస్పర సహకారంతో సహకార వ్యవస్థను బలోపేతం చేద్దామన్నారు.కెడిసిసి చాట్రాయి బ్రాంచి మేనేజర్ ఎస్ ప్రభాకర్ పోలవరం పిఎసిఎస్ చైర్మన్ చెలికాని బాబ్జి మోరంపూడి నాగేశ్వరరావు మాదాల నరసింహారావు పరసా చెన్నారావు సీఈవో ఉమ్మడి సీతారాములు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది దేశిరెడ్డి కి చిరు సత్కారం చేశారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదని, ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కొత్తపేట ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వైయస్ఆర్సీపి నాయకులు నామాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజనగరం జీఎస్ఎల్ హాస్పిటల్ వైద్యులు దీపిక, వైద్య బృందం వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి), నాంద్ర నాగమోహన్ రెడ్డి, నేలపూడి రత్నకుమారి, సర్పంచ్‌లు మార్గాని కరుణ ఏసు, ఎన్ లావణ్య కుమార్ రాజా, కట్టా శ్రీనివాస్, ఏడిద సత్య మెహర్ ప్రసాద్, తాడి నాగ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పరిషత్ కార్యాలయం ఆవరణలో 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన వివిధ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను ఎంపీడీవో ఎస్ వెంకట చలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభ ప్రశాంతంగా ముగిసింది. ఈ సభకు డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ సభలలో వచ్చిన పలు సమస్యలను ప్రజా వేదికలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొళ్ళ క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజేశ్వరి దొరబాబు, వైస్ ఎంపీపీలు 1, 2 ఏనుగు శ్రీను, లోండ రత్నకుమారి బాబు, డ్వామా విజిలెన్స్ అధికారి, ఇన్చార్జ్ ఏపిడి రాజేష్, ఎస్ఆర్పి రవి, ఏపీవో నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.